# పెనుగొండలో రంజాన్ పండుగ వేడుకలు...



పెనుగొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పెనుగొండ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు శనివారం వంతెన వీధిలో జమియా మసీద్ నందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు శనివారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో అత్యంత నిష్టతో ఉపవాసాలు ఉన్న ముస్లింలు పెద్ద ఎత్తున మసీదుకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇరగవరం మండలంలోని కాకిలేరు, ఐతంపూడి , ఏలేటిపాడు, తూర్పు విప్పర్రు, రాపాక, మరియు పెనుగొండ పరిసరాల ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సంక్షేమ సంఘ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్, కోశాధికారి షేక్ సుజాయుద్దీన్, ప్రత్యేక ప్రార్థనలలో మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం కార్యదర్శి షేక్ భాషా, అధ్యక్షులు షేక్ మాయిషరీఫ్, రబ్బానీ, షాకిర్, , షరీఫ్ , బషీర్, యూసుఫ్, అగ్రి కల్చర్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ రహీం , ఏలేటిపాడు నాగూర్, హుస్సేన్, మాషీన్, షేక్ మాబు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన మంత్రి కారుమూరి




.తణుకు – ప్రభాత వార్త :వేసవి ఉష్ణోగ్రతలు దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు కారుమూరి సేవ సమితి ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో గల ఆర్ట్స్ కళాశాల,వి మ్యాక్స్ థియేటర్ వద్ద, ఇరగవరం గ్రామంలో చలివేంద్రాలను రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి తనయులు కారుమూరి సునీల్ కుమార్,మంగెన సూర్య , చిట్టూరి సుబ్బారావు బోడపాటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు .




# అభిమాన నటుల వివాదంతో హత్య



అత్తిలి – ప్రభాత వార్త :అభిమాన నటుల వీడియో స్టేటస్ విషయంలో వివాదం వచ్చి తోటి పెయింటర్ ను హత్య చేసిన సంఘటన అత్తిలి లో జరిగింది .తణుకు సిఐ సీహెచ్ ఆంజనేయులు తెలిపిన సమాచారం ప్రకారం ఏలూరు గ్రామానికి చెందిన పెయింటర్ లు అత్తిలి మసీదు వీధిలో నజీర్ అనే వ్యక్తి గృహానికి పెయింట్ వెయ్యటానికి మూడురోజుల క్రితం అత్తిలి వచ్చారు పెయింట్ వేస్తూ భవనంలోనే నిద్రిస్తున్నారు .హరికుమార్ ప్రభాస్ అభిమాని కావటంతో పాటు ఏలూరు ప్రభాస్ అభిమాన సంఘానికి కార్యదర్శి గా కూడా పనిచేస్తున్నాడు .తన వాట్సాప్ లో ప్రభాస్ వీడియోను స్టేటస్ గా పెట్టుకున్నాడు .కిషోర్ పవన్ కళ్యాణ్ అభిమాని కావటంతో పవన్ స్టేటస్ పెట్టుకోవాలని హరికుమార్ ను కోరాడు .దీనిపై గత రాత్రి ఇద్దరిమధ్య గొడవజరగటంతో హరికుమార్ సెంట్రింగ్ కర్రతో కిషోర్ తలపై బలంగా కొట్టటంతో పాటు సిమెంటు రాయి తో ముఖం మీద కొట్టటంతో కిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు .హరికుమార్ పారిపోయాడని సీఐ చెప్పారు .మృతుని భార్య తో విడాకులు తీసుకున్నాడని , ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు .తండ్రి లింగపాలెంలో ఉంటున్నాడని తెలిపారు .సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎస్ ఐ కె .సీహెచ్ .స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# ధాన్యం డబ్బు సకాలంలో వేయాలి

## - సగటు దిగుబడి 45 బస్తాలు





నరసాపురం ప్రభాతవార్త: ఏలూరు పశ్చిమ జిల్లాల్లో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాల్వాలో రైతుల నుండి 11 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులు తలపెట్టారు గత పది రోజులుగా ధాన్యం వేగంగా ఆరోవొబి లకు మిల్లర్లకు చేరుతుంది. మద్దతు ధరలను ప్రకటించారు డెల్టాలో ప్రతి రైతు కూడా ఎకరాకు దాళ్వా దిగుబడి 45 నుండి 52 బస్తాల వరకు తీయగలిగారు దీంతో 12 లక్షలు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రాగలదని భావిస్తున్నారు పైగా సార్వా పంటలో వచ్చిన ఇబ్బందులను కూడా అధికారులు ఈసారి అధిగమిస్తూ బోని సంచులు రవాణా చార్జీలు కూడా బాగా సిద్ధం చేశారు అయితే రైతు నుండి ధాన్యం సేకరించిన 15.20 రోజుల్లోగా నగదు చెల్లించాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



# జనసేన మాకు మిత్రపక్షం

## పితాని వ్యాఖ్యలపై బిజెపి నాయకులు ఖండన



పెనుమంట్ర, ఏప్రిల్–22, ప్రభాతవార్త: జనసేన పార్టీ బిజెపికి మిత్రపక్షమని, జనసేన పార్టీ టిడిపి తో కలవకుండా బిజెపి అడ్డుపడుతుందని పితాని చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు బిజెపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మార్టేరు రోటరీ భవనం లో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా ఇటీవల పాలకొల్లు పట్టణంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను పార్టీ జిల్లా కమిటీ తరపున తాతాజీ తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ టిడిపి తో కలవకుండా బిజెపి అడ్డుకుంటుందని పితాని చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఆయన ఖండించారు. జనసేన పార్టీ ఎంతోకాలంగా తమ మిత్రపక్ష పార్టీ అని తాతాజీ స్పష్టం చేశారు. అధికారం కోసం అనైతిక పొత్తులు పెట్టుకునే చరిత్ర తెలుగుదేశం పార్టీదే నన్నారు. టిడిపి ప్రజా కంటక పాలన వల్లే 2019 ఎన్నికల్లో 151 సీట్లు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి ఎప్పటికప్పుడు ఎండగడుతోందన్నారు. అదే కోవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బిజెపి లాంటి అవినీతి రహిత పార్టీని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ మిత్రపక్షమైన జనసేనతో కలిసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే దిశగా పనిచేస్తున్నామని తాతాజీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నమట్ల కబర్ది, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, పెనుమంట్ర మండల అధ్యక్షులు కేహెచ్ పి ప్రసాద్ రెడ్డి, ఆచంట మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగ వెంకట సుబ్బారావు, పెనుగొండ మండల ఇన్చార్జి దొడ్డిపట్ల నాగూర్, పెనుమంట్ర మండల ప్రధాన కార్యదర్శి గోపరాజు మారుతి కృష్ణ, పెనుమంట్ర మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపే సుందర రావులు సమావేశంలో పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకై మే 3న రాష్ట్ర వ్యాప్త రాస్తారోకో

## - బహిరంగ సభలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

తాడేపల్లిగూడెం : ప్రభాతవార్త : ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై వామపక్షాలతోపాటు ప్రతిపక్ష పార్టీలతో కలిసి మేనెల 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహిస్తున్నామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్.కె. గ్రౌండ్లో ప్రచార భేరి యాత్ర బహిరంగ సభ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వంత స్వలాభం కోసం ప్రవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అనేకమంది ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి పరిశ్రమను విశాఖపట్నంలో నిర్మిస్తే దానిని నేటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలోని ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు. కార్మికులు, ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా కలిసి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు రాస్తారోకో నిర్వహిస్తున్నామని దీనికి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినతరువాత దేశ పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. 9ఏళ్ళ మోడీ పరిపాలనలో కార్మిక హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతీ పేదవాడిని ధనవంతులు చేస్తామని చెప్పిన మోడీ నేడు అదాని, అంబానీలకు రెడ్ కార్పెట్లు పరుస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకులు లాంటి వాటిపై అత్యధికంగా




రేట్లు పెంచారన్నారు. తినే ఆహారం, ఆరోగ్యానికి ఉపయోగించి మందులపై కూడా జిఎస్టి వసూలు చేసి సామాన్యులకు ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నబిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

# ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంది

## -ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఎప్పుడూ కూడా అండగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం ముస్లిం సోదరులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ పాషా, నత్తర్ పాషా, అబ్దుల్, సుభాని, సిలార్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# దాబాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీ




జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని దాబా హోటల్స్లో శనివారం సాయంత్రం సీఐ బాలసురేష్బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ బాలసురేష్బాబు మాట్లాడుతూ దాబాలకు వచ్చే వారి వివరాలను సమగ్రంగా తెలుసుకోవాలని, అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీఐ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఘనంగా రంజాన్ వేడుక



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ముస్లీం సోదరులు శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. బయనేరు వాగు సమీపంలోని ఈద్గా వద్ద ముస్లీం గురువు హైదర్ అలీ రజ్వీ ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. బిలాల్ మసీదు కమిటి అధ్యక్షుడు షేక్ జిలానీ, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, ముస్లీం పెద్దలు షేక్ బాజీ (టిప్టాప్), షేక్ ముస్తఫా, షాజహాన్, మహబూబ్, అమీర్, యాకూబ్, బడా బాబు, మౌలాలీ, హమీర్, ఉమర్ ఆలీ, దాదా సాహెబ్, రబ్బాని, మదాని, మదీనా, ఖాదర్



తదితర ముస్లీం పెద్దలు పాల్గొన్నారు. గతంలో కంటే ఈ పర్యాయం అధిక సంఖ్యలో ముస్లీంలు రంజాన్ వేడుకల్లో పాల్గొనడం విశేషం. అనంతరం ఈద్గా నుంచి జంగారెడ్డిగూడెం పట్టణంలోని కబరిస్తాన్ వరకు ముస్లీంలు ప్రార్థనలు చేసుకుంటూ వచ్చి మృతి చెందిన పూర్వీకులను స్మరించుకున్నారు, కాగా, మండలంలోని తాడువాయి ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో ముస్లీం నాయకులు ఎస్ఎస్.ఆస్మాయిల్, మీరావలీ, అబ్దుల్ సలాం, బిలాల్ మసీదు నూతన కమిటి అధ్యక్షుడు ఎండి.రహమాన్, అబ్బులు పత్వా, రసూల్, జఫ్రుల్లా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, లక్కవరం, దేవులపల్లి గ్రామాల్లోనూ ముస్లీంలు రంజాన్ వేడుకను నిర్వహించారు.

# ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంది

## -ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 22 ప్రభతవార్త :ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఎప్పుడూ కూడా అండగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం ముస్లిం సోదరులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ పాషా, నత్తర్ పాషా, అబ్దుల్, సుభాని, సిలార్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రష్యాలో తొలి సోషలిస్టు విప్లవయోధుడు లెనిన్

భీమవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రజలను పట్టి పీడిస్తున్న రష్యన్ జార్ చక్రవర్తుల దోపిడీ,నియంత పాలన అంతమొందించి రష్యాలో తొలి శ్రామిక రాజ్యం సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పిన గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో రష్యన్ సోషలిస్టు విప్లవ యోధుడు వి.ఐ.లెనిన్ 153 వ జయంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కారల్ మార్క్స్ అందించిన కమ్యూనిస్టు మోనిఫెస్టో, మార్క్సిజం ఆధారంగా ఆకలి,




దారిద్ర్యం,పేదరికం, ఆర్థిక అసమానతలు, దోపిడీ లేని సమసమాజాన్ని స్థాపించి ప్రపంచంలో ఎన్నో దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాల ఏర్పాటుకు బాటలు వేసిన గొప్ప విప్లవకారుడు లెనిన్ అన్నారు. లెనిన్ విప్లవ పోరాట స్ఫూర్తితో చైనా, వియత్నాం, క్యూబా లాంటి అనేక లాటిన్ అమెరికా దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. మనిషిని మనిషి దోచుకునే దోపిడీ వ్యవస్థ అంతానికి సమాజంలో అందరూ ఉన్నతంగా జీవించాలనే అంతర్జాతీయ మానవతా వాదం కమ్యూనిస్టు సిద్ధాంతాల వ్యాప్తికి లెనిన్ బాటలు వేశారని నివాళులర్పించారు.. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్,నాగిడి శాంతమూర్తి,కిలారి మల్లేశ్వరరావు, ఆకల రాము,పాలా త్రిమూర్తులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దర్భరేవులో రెవెన్యూ మంత్రి ధర్మాన సభ

ప్రభాతవార్త నరసాపురం : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం నరసాపురం మండలం ధర్భరేవు గ్రామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు .మధ్యాహ్నం రెండు గంటలకు ఆయన నరసాపురం వస్తారు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముద్దు నూరి ప్రసాదరాజు ఇంటికి వెళతారు .అక్కడ నుండి బయలుదేరి గ్రామంలో1602 మంది రైతులకు1754 ఎకరాలకు సంబంధించి కంపెనీ భూమి పట్టాలను ఇటీవల అన్ని విధాల ఉపయోగపడేలా దస్తావేజులు కింద తయారు చేసినందున వాటిని రైతులకు అందజేస్తారు.

## మైనర్ డ్రైవింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన



ఆగిరిపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నూజివీడు రహదారిపై వడ్లమాను వద్ద మైనర్ వాహనదారులకు వారి తండ్రి లకు రోడ్డు భద్రతపై స్థానిక ఎస్సై నంబూరు చంటిబాబు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయరాదని వాహనాలు ఇచ్చిన యజమానులపై కేసును నమోదు చేయబడతాయని, వాహనాలు సీజ్ చేయబడతాయని అన్నారు. హెల్మెట్ దారుణ తప్పనిసరిగా చేయాలని నిబంధనలకు ఎవరైనా అధిక్రమిస్తే అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## కృత్రిమ ఆక్సిజన్ పరికరం అందజేత




ఆగిరిపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండలం తోటపల్లి లోని హీల్ స్కూల్ వైద్య విభాగానికి విజయవాడకు చెందిన తుమ్మల సుబ్బారావు శనివారం కృత్రిమ ఆక్సిజన్ పరికరాన్ని అందజేశారు. సుమారు 80000 విలువ గల ఈ పరికరము అమెరికా నుంచి తెప్పించడం జరిగిందని, 800 మంది విద్యార్థులు ఉన్న ఈ స్కూలులో అత్యవసర సమయంలో కృత్రిమ ఆక్సిజన్ ఎంతగానో ఉపయోగపడుతుందని హీల్ స్కూల్ కార్యదర్శి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ భాగస్వామ్య నిర్వాహకులు పాలడుగు వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సి



కైకలూరు ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) : స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్) రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ తో కలిసి కైకలూరు, కలిదిండి లో ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రేమతో ఆలింగనం చేసుకుని, ప్రత్యేక నమాజ్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలియ చేసారు.

## కొల్లేరు సమస్యల పరిష్కారం టిడిపికే సాధ్యం - బలే యేసు



కైకలూరు ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) కొల్లేరు సమస్యలు పరిష్కారం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికార కమిటీ కన్వీనర్ బలే ఏసు రాజు తెలిపారు. శనివారం మండలంలోని పెంచికలమర్రు,వడ్లకూటితిప్ప గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర సరుకులతో సహా ధరలు ఆకాశానికి అంటుతున్నాయని, సామాన్యుడు బతకడం కష్టంగా ఉంటూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా లేవని, కావున ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మండలపార్టీ అధ్యక్షులు త్రినాధరాజు,రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి మల్యాద్రి,మాజీ సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు,మాజీ జెడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, తలారి రాజేష్, యాదవ్ సమితి కార్యదర్శి సత్యనారాయణ రాజు, కలిదిండి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు), మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి రాధాకృష్ణ, వీరాబత్తిన సుధ,తేరా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ భవన స్లాబ్ పనులు ప్రారంభం

.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి గ్రామం బొంతువారిపాలెం లో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మంజూరు చేయించిన 50లక్షల రూపాయల తో నిర్మించే కమ్యూనిటీ హాలు నిర్మాణం, స్లాబ్ పనుల ను అత్తిలి మండల వైసీపీ నాయకులు ప్రారంభించారు .ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ , అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , గంటా నాగరాజు , రంభ సూరిబాబు కంకటాల సతీష్ , పెచ్చెట్టి రామకృష్ణ , బొంతు దానయ్య దిరిశాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు .

## ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్ చేసిన మాజీ ఎంఎల్ఏ ఆరిమిల్లి

తణుకు – ప్రభాత వార్త :నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు .ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో సినీ రంగం లోను , రాజకీయ రంగంలోను ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 100చోట్ల శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఆలోచన చేసి రాష్ట్రంలో 100చోట్ల శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. దాన్లో భాగంగా మే 14 న పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవంలో భాగంగా తణుకు నియోజకవర్గంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా దాదాపు 75 టీములు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ టీం కి ట్రోఫీ 50 వేలు రూపాయలు, రెండో బహుమతిగా ట్రోఫీ 30 వేల రూపాయలు , మూడో బహుమతిగా ట్ ట్రోఫీ మరియు 15 వేలు రూపాయలు అందజేస్తామని తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు. ఈ టోర్నమెంట్ ఆదివారం ఉదయం 8 గంటలకు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభిస్తారని తెలిపారు. చేతుల మీదగా ప్రారంభించబడుతుందని అన్నారు, , ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్ ,నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవరామకృష్ణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రాంబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, అత్తిలి మండల ప్రెసిడెంట్ అనాలా ఆదినారాయణ, తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్, నీటి సంఘ అధ్యక్షులు నల్ల భాస్కరరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుహాపాల్గొన్నారు.

## తణుకు 27,28, 29వ వార్డులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

తణుకు – ప్రభాత వార్త:తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు పట్టణం 27, 28 , 29వ వార్డులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరిమిల్లి రాధాకృష్ణ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలపై దాడిలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రభుత్వము నంద్యాలలో అబ్దుల్ అనే వ్యక్తి కుటుంబం వైసీపీ దాడులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని అన్నారు. ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం లో నారా చంద్రబాబు నాయుడు మీద రాళ్లదాడి చేశారని ప్రతిపక్ష నాయకుడికే రక్షణ లేదని సామాన్య ప్రజలకి రక్షణయేదని ప్రశ్నించారు. 27వ వార్డ్ అధ్యక్షులు కొత్తలంక సుబ్రమణ్యం , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి చిన్నారావు, వార్డ్ ఇంచార్జ్ వెంకట సుబ్బారావు ,28 వ వార్డు ఇంచార్జ్ గండి రామకృష్ణ, వార్డు అధ్యక్షులు తడాల వెంకన్న, కార్యదర్శి వడ్డీ రాము , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ రాజాబాబు 29 వ వార్డు ఇంచార్జ్ కాకిలేటి హరినాథ్ , కార్యదర్శి వెలుగట్ల శ్రీరామకృష్ణ, వార్డ్ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, తణుకు టౌన్ టిడిపి అధ్యక్షులు కలగర వెంకట కృష్ణ, టౌన్ సెక్రటరీ ఒమ్మి రాంబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ , నరసాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ , తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, పట్నం మహిళా అధ్యక్షురాలు కుప్పల ఇంద్ర దేవి, స్టేట్ మహిళ కార్యదర్శి తామరపు రమణమ్మ, తేతల సాయి, మారుతీ రావు నాయకులు కార్యకర్తలుహాపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించాలి ఎంపీపీ వాసురెడ్డి

పెనుమంట్ర, ఏప్రియల్-21, ప్రభాతవార్త: రబీ సీజన్లో క్షేత్ర స్థాయిలోని రైతులకు అవగాహన కల్పిస్తూ వారు పండించిన ధాన్యానికి రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సకాలంలో తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసురెడ్డి) పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సోమరాజు ఇల్లెందులపర్రు, మార్టేరు ఆర్బికేలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విఏవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు రైతు కళ్ళాల్లోనికి వెళ్లి ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సన్న,చిన్న కారు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మిల్లర్ తో రైతులకు అనుసంధానం లేకుండా ఉండేందుకే ఆన్లైన్ ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యానికి 17% తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టుకొని షెడ్యూల్ ప్రకారం వారి పరిధిలో గల రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తెలియజేయడం ద్వారా అవసరమైన గోనె సంచులను పొందవచ్చునన్నారు. ఇందుకుగాను మండలంలో అవసరమగు గోనె సంచులకు గాను ఇప్పటికే గోనె సంచులు ఆర్బికేల నందు చేర్చడం జరిగినదన్నారు. ధాన్యం సేకరణలో ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967 కి వివరాలు తెలియజేస్తే వెంటనే వారి పై తగు చర్యలు



తీసుకుంటారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు శ్రద్ధ ఓపిక సహనం, సమన్వయంతో రైతులకు ఇటువంటి ఇబ్బందులు కలక్కుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని, సర్పంచులు మట్ట కుమారి రాము, ఉప సర్పంచ్ కర్రి వేణు, ఎంపీటీసీలు, మండల వ్యవసాయ శాఖ అధికారిని మద్దాల జైదుర్గ మాధురి, పంచాయతీ కార్యదర్శి ఎన్. సత్యనారాయణ, ఏఈఓలు సత్యనారాయణ, జయలక్ష్మి,గంగ,దుర్గ భవాని, కౌలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం

.అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ 221 వ రోజు రంజాన్ పండుగ సందర్భముగా అత్తిలి గ్రామ ప్రముఖుడు మహమ్మద్ సంషుద్దీన్ కుమారుడు సిరాజుద్దీన్ పేరున మిత్రుడు మాజీ ఏ.ఎం.సి.చైర్మన్ పోలిశెట్టి చంటి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ,మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్, అత్తిలి మండల తెలుగుయువత అధ్యక్షుడు పోలిశెట్టి చందు,బోడపాటి సూర్యచంద్రరావుపోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్,బలుసు వెంకటేశ్వరరావు,చేకూరి రవి,పోలిశెట్టి గోపి, శీలబోయిన దామోదర్,మన్యం దానయ్య, షేక్ మస్తాన్,బోడపాటి నరేంద్ర ,కాసా వీరభద్రుడు,చిట్టాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి లో ముస్లిమ్ లు ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగ నమాజ్ అత్యంత భక్తశ్రద్ధలతో జరుపుకొన్నారు.నెల రోజుల పాటు మసీదు లో అత్యంత కటీన ఉపవాస దీక్షలు ఆచరించి,నెలవంక దర్శనం తో విరమించి మసీదు నుండి అందరూ తక్బీర్ పఠిస్తూ ఈద్గా వద్దకు వెళ్ళి రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్ ఆచరించారు. ఈ నమాజ్ లో మస్జిద్ ఈమామ్ అబ్దుల్ గఫూర్ సాహెబ్ చదివించి, రంజాన్ పండుగ నమాజ్ ప్రాముఖ్యత, ఉపవాస దీక్షలు ఆవశ్యకత గురించి చెప్పారు. రంజాన్ ఉపవాస దీక్షలు నెల రోజులలో ఉపవాస విరమణ సమయములో ఆహార పదార్థాలు పంపిన హిందూ సోదరులు అందరి పేరు పేరున దువా చేసారు. మండలము లో ముస్లిమ్ లు అందరికీ ప్రతి ఇంటికి రంజాన్ తౌఫా అందచేసిన మంత్రి కారుమూరి



వెంకట నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు. ముస్లిమ్ సోదరులు నమాజ్ తర్వాత ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్దకు పలువురు హిందూ, క్రైస్తవ సోదరులు వచ్చి ఈద్ ముబారక్ తెలిపి శుభా కాంక్షలు చెప్పారు. మస్జిద్ పెద్దలు జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు మహమ్మద్ హబిబుద్దీన్,మసీదు కార్యదర్శి క్వాజా వల్లి , అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ లెనిన్ ఆశయాలను సాధిద్దాం

ప్రభాతవార్త–ఏలూరు : మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యా విప్లవ రథసారధి కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బద్దా వెంకట్రావులు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ లెనిన్ 153వ జయంతి, సిపిఐ(ఎంఎల్) 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఏలూరు చిట్టివలసపాకల్లోని న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రష్యాలో జారు చక్రవర్తికి వ్యతిరేకంగా తీరుగుబాటు చేసి, కార్మిక రాజ్యాన్ని స్థాపించిన లెనిన్ బాట మనకు అనుసరణీయమని వారు పేర్కొన్నారు. కారల్ మార్క్స్, ఎంగెల్స్ రూపొందించిన కమ్యూనిస్టు సిద్ధాంతం వెలుగులో ప్రపంచంలో మొట్టమొదటి సారిగా విప్లవాన్ని విజయవంతం చేశాడని వివరించారు. మార్క్సిస్టు మహోపాధ్యాడుగా పేరు గాంచిన లెనిన్ జయంతి రోజునే భారత దేశంలో విప్లవ పార్టీ సిపిఐ ( ఎంఎల్) ఏర్పడిందని తెలియజేశారు. రివజనిష్టు, నయా రివిజనిష్టుల వర్గసంకర రాజకీయ విధానాలను వ్యతిరేకంగా నగ్జలబరీ పంథాలో, సాయుధ పోరాట లక్ష్యంతో విప్లవ పార్టీ ఏర్పడిందని చెప్పారు.



సమసమాజ స్థాపనకై విప్లవ పంథా లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఆదివాసీలు, గిరిజనుల తరపున అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రభుత్వాలు, పాలకులకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడి అనేక విజయాలు సాధించిందన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల అప్పారావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యర్రా శ్రీనివాసరావు, మంగం అప్పారావు, ఎన్.నెహ్రూబాబు, రంగాల నూకరాజు, ఐఎఫ్టియు నాయకులు గడసాల వెంకటరమణ, సందక అప్పారావు, రాచీటి జాన్, సింహాచలం, కె.చిట్టియ్య, బగాది రమణ, పి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని దొరసానిపాడు గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంగా రంజాన్ వేడుకలకు హాజరై ముస్లిం సోదరులతో, మత పెద్దలతో కలసి ప్రార్థనలో పాల్గొని నమాజ్ అనంతరం ద్వారకాతిరుమల మండలంలోని ముస్లిం సోదరులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ద్వారకాతిరుమల వైయస్సార్ సిపి పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు,సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి,జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, స్థానిక సర్పంచ్ సిద్దిరాజు,ఐ.యస్ జగన్నాధపురం సర్పంచ్ ఏసుబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నవరం, అన్సారి భాష, రుద్ర సురేష్,పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు మరియు మండలం ముఖ్య నాయకులు ముస్లిం మైనార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎకరాకు 100 సంచు ల వరకు అనుమతి

ఉంగుటూరు ప్రభాతవార్త : ప్రస్తుత రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు నందు రైతుల విజ్ఞప్తి మేరకు కొన్ని నిబంధనలు సవరించబడినవి ఏలూరు ఆర్డిఓ కె.పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉంగుటూరు మండలం నారాయణపురం ,చేబ్రోలు గ్రామాల్లో రైతులు మాసూళు చేసి ధాన్యం ఎగుమతి చేస్తున్న కళ్ళాలకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు ఒక్కింటికి 92 నుండి 100 సంచులకు పెంచి కొనుగోలుకు అనుమతించిందని ఇదివరలో ఎగుమతి చేసిన రైతులు మిగిలిన 8 సంచులు మరల ఇపుడు అమ్ముకొనుటకు అవకాశం ఉందని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. తదుపరి ఉంగుటూరు ఆర్ బి కె పరిశీలించారు



.తదుపరి తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రమణారావు ,వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు ,డీసీఎంఎస్ మార్కెటింగ్ ఇంచార్జి సంతోష్ ,కో ఓపెరటివ్ సొసైటీ లతో సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గ్రామాల్లో మంచినీటికి కటకట

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మండలం మంగళ గొట్టు పాలెం లో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటునరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు ప్రచారం చేశారు . ప్రభుత్వం ఈ గ్రామంలో కనీసం త్రాగడానికి మంచినీరు కూడా సరఫరా చేయట్లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడ ఉమామహేశ్వరరావు శంకరపు వెంకటేశ్వరరావు ముక్కు బాబురావు కడలి మాషేనురావు దొంగ సత్యనారాయణ కౌరు రామ్మూర్తి గుబ్బల బాబురావు మలుల పెద్దిరాజు చింతపల్లి సింహాచలం ఇల్లా సింహాచలం పెచ్చేటి శ్రీనివాసరావు చింతపల్లి చిన్న సత్యనారాయణ ఇల్ల చిట్టయ్య



ఇల్లా వెంకటేశ్వరవు కవురుశ్రీనువాసురావు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఒంటి పూట పని కల్పించాలి

అత్తిలి – ప్రభాత వార్త ::వేసవి తీవ్రత అధికంగా ఉండడం వలన రెండు పూటలా పనిచేయడం సాధ్యం కాదని దానిని తక్షణం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్తిలి మండలం వరిగెడు గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు వీరభద్రరావు మాట్లాడుతూ ఒకవైపు ఎండ వేడిమి, మరోవైపు ఉక్క పోత పని ప్రదేశంలో తీవ్రంగా ఉండడం వలన ఉపాధి కూలీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. పని ప్రదేశంలో ప్రభుత్వం త్రాగునీరు అందించకపోవడం వలన కూలీలు తెచ్చుకున్న కొద్దిపాటి మంచినీరు సరిపోవడం లేక, అధిక దాహంతో కూలీలు అలమటిస్తున్నారని వీరభద్రరావు పేర్కొన్నారు. పని ప్రదేశంలో కూలీలకు మంచినీరు సదుపాయంతో పాటు గతంలో పనిముట్లకు ఇచ్చే పారితోషకాలు వేసవి అలవెన్స్ వంటి సదుపాయాలు ఇప్పటికే రద్దు చేశారని విమర్శించారు. ప్రస్తుతం పని ప్రదేశంలో



కార్మికుడి హాజరకోసం మొబైల్ యాప్ ను ప్రవేశపెట్టడం వంటి కొత్త విధానం పెట్టడం వలన కూలీలే ఈ పని మాకు వద్దు బాబోయ్ అంటూ పనికి రాకుండా ఉండే విధంగా ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీలి శ్రీనివాసరావు, అని శెట్టి లక్ష్మి,పంపన అరవ రాజు, ఉసుమర్తి కొండయ్య, చీలి రత్నం, మోటూరి పుల్లయ్య, ఉండ్రాజవరపు పుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో రంజాన్ వేడుక

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణంలో పలు వార్డుల్లో ముస్లింలు అధికంగా ఉన్నారు. రంజాన్ వేడుకలను ఎంతో పవిత్రంగా అట్టహాసంగా జరిపారు. పంజా సెంటర్లో శనివారం సాయంత్రం పాయసం పంపిణీ చేశారు రంజాన్ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని ప్రార్థనలు జరిపారు .ఆయనకు స్థానిక అంజు మన్ సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ యొక్క విశిష్టతను వివరించారు. నరసాపురం సొసైటీ అధ్యక్షులు షేక్ బుల్లి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ విప్లవ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ విఐ లెనిన్ సిపిఐ



ప్రభాతవార్త–ఏలూరు : ప్రపంచంలో మొట్టమొదట కార్మిక శ్రేయో రాజ్య స్థాపకుడు కామ్రేడ్ వి.ఐ.లెనిన్ నిరంతర పోరాట స్ఫూర్తి ప్రదాత అని, ఆయన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నత వ్యక్తి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నందు కామ్రేడ్ విఐ లెనిన్ 153 జయంతి కార్యక్రమం ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ కేవలం 30 వేల పార్టీ సభ్యులతో ఆనాడు జార్ చక్రవర్తి పై పోరాటాన్ని జరిపి వి.ఐ.లెనిన్ విజయం సాధించడంతో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయని ఆ పోరాటం స్ఫూర్తితోనే 1925 డిసెంబర్ 25 తేదిన మన దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. లెనిన్ చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పనిచేయడమే కమ్యూనిస్టు పార్టీ నాయకులు సభ్యులు ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య మాట్లాడుతూ వి ఐ లెనిన్ నిరంతర ఉద్యమ స్ఫూర్తి అని ఆయన మరణాంతరం భౌతిక కాయాన్ని రసాయనాలలో భద్రపరిచి ప్రజలందరి సందర్శనార్థం ఉంచడం ద్వారా ఆయన చేసిన పోరాటాల స్ఫూర్తిని నిరంతరం ఆయన్ని చూసినప్పుడు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు తెర్లాపు శ్రీను, మావూరి విజయ, సాయన అభిలాష్, వీర్ల డీజే జగన్నాథం, గొర్లి స్వాతి పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలి

భీమవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : సహకార సంఘాలకు నూతనంగా ఏర్పడిన పాలకవర్గాలు రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం అండలూరు సొసైటీకి నూతన త్రిసభ్య కమిటీగా ఎంపికైన త్రిసభ్య కమిటీ చైర్మన్ మానుకొండ ప్రదీప్, సభ్యులు చవ్వాకుల రాజేష్ కుమార్, బొంతు కాళిదాసులు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు మేలు జరిగేందుకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వమే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను ఆదుకుంటున్నారని



అన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు రైతులను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. త్రిసభ్య కమిటీలు రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, సర్పంచ్ నల్లిమిల్లి వేణుక, గొలగాని సత్యనారాయణ, నూకల కనకారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెనుగొండలో రంజాన్ పండుగ వేడుకలు...



పెనుగొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పెనుగొండ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు శనివారం వంతెన వీధిలో జమియా మసీద్ నందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు శనివారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో అత్యంత నిష్టతో ఉపవాసాలు ఉన్న ముస్లింలు పెద్ద ఎత్తున మసీదుకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇరగవరం మండలంలోని కాకిలేరు, ఐతంపూడి , ఏలేటిపాడు, తూర్పు విప్పర్రు, రాపాక, మరియు పెనుగొండ పరిసరాల ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముస్లిం సంక్షేమ సంఘ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్, కోశాధికారి షేక్ సుజాయుద్దీన్,ప్రత్యేక ప్రార్థనలలో మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం కార్యదర్శి షేక్ భాషా,అధ్యక్షులు షేక్ మాయిషరీఫ్, రబ్బానీ, షాకిర్, , షరీఫ్ , బషీర్, యూసుఫ్, అగ్రి కల్చర్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ రహీం , ఏలేటిపాడు నాగూర్, హుస్సేన్, మాపీన్, షేక్ మాబు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన మంత్రి కారుమూరి




.తణుకు - ప్రభాత వార్త :వేసవి ఉష్ణోగ్రతలు దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు కారుమూరి సేవ సమితి ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో గల ఆర్ట్స్ కళాశాల,వి మ్యాక్స్ థియేటర్ వద్ద, ఇరగవరం గ్రామంలో చలివేంద్రాలను రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి తనయులు కారుమూరి సునీల్ కుమార్,మంగెన సూర్య , చిట్టూరి సుబ్బారావు బోడపాటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు .




# అభిమాన నటుల వివాదంతో హత్య



అత్తిలి - ప్రభాత వార్త :అభిమాన నటుల వీడియో స్టేటస్ విషయంలో వివాదం వచ్చి తోటి పెయింటర్ ను హత్య చేసిన సంఘటన అత్తిలి లో జరిగింది .తణుకు సిఐ సీహెచ్ ఆంజనేయులు తెలిపిన సమాచారం ప్రకారం ఏలూరు గ్రామానికి చెందిన పెయింటర్ లు అత్తిలి మసీదు వీధిలో నజీర్ అనే వ్యక్తి గృహానికి పెయింట్ వెయ్యటానికి మూడురోజుల క్రితం అత్తిలి వచ్చారు పెయింట్ వేస్తూ భవనంలోనే నిద్రిస్తున్నారు .హరికుమార్ ప్రభాస్ అభిమాని కావటంతో పాటు ఏలూరు ప్రభాస్ అభిమాన సంఘానికి కార్యదర్శి గా కూడా పనిచేస్తున్నాడు .తన వాట్సాప్ లో ప్రభాస్ వీడియోను స్టేటస్ గా పెట్టుకున్నాడు .కిషోర్ పవన్ కళ్యాణ్ అభిమాని కావటంతో పవన్ స్టేటస్ పెట్టుకోవాలని హరికుమార్ ను కోరాడు .దీనిపై గత రాత్రి ఇద్దరిమధ్య గొడవజరగటంతో హరికుమార్ సెంట్రింగ్ కర్రతో కిషోర్ తలపై బలంగా కొట్టటంతో పాటు సిమెంటు రాయి తో ముఖం మీద కొట్టటంతో కిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు .హరికుమార్ పారిపోయాడని సీఐ చెప్పారు .మృతుని భార్య తో విడాకులు తీసుకున్నాడని , ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు .తండ్రి లింగపాలెంలో ఉంటున్నాడని తెలిపారు .సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎస్ ఐ కె .సీహెచ్ .స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# ధాన్యం డబ్బు సకాలంలో వేయాలి

## - సగటు దిగుబడి 45 బస్తాలు





నరసాపురం ప్రభాతవార్త : ఏలూరు పశ్చిమ జిల్లాల్లో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాల్వాలో రైతుల నుండి 11 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులు తలపెట్టారు గత పది రోజులుగా ధాన్యం వేగంగా ఆరోవొబి లకు మిల్లర్లకు చేరుతుంది. మద్దతు ధరలను ప్రకటించారు డెల్టాలో ప్రతి రైతు కూడా ఎకరాకు దాళ్వా దిగుబడి 45 నుండి 52 బస్తాల వరకు తీయగలిగారు దీంతో 12 లక్షలు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రాగలదని భావిస్తున్నారు పైగా సార్వా పంటలో వచ్చిన ఇబ్బందులను కూడా అధికారులు ఈసారి అధిగమిస్తూ బోని సంచులు రవాణా చార్జీలు కూడా బాగా సిద్ధం చేశారు అయితే రైతు నుండి ధాన్యం సేకరించిన 15.20 రోజుల్లోగా నగదు చెల్లించాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



# జనసేన మాకు మిత్రపక్షం

## పితాని వ్యాఖ్యలపై బిజెపి నాయకులు ఖండన



పెనుమంట్ర, ఏప్రిల్-22, ప్రభాతవార్త: జనసేన పార్టీ బిజెపికి మిత్రపక్షమని, జనసేన పార్టీ టిడిపి తో కలవకుండా బిజెపి అడ్డుపడుతుందని పితాని చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు బిజెపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మార్టేరు రోటరీ భవనం లో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా ఇటీవల పాలకొల్లు పట్టణంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను పార్టీ జిల్లా కమిటీ తరఫున తాతాజీ తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ టిడిపి తో కలవకుండా బిజెపి అడ్డుకుంటుందని పితాని చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఆయన ఖండించారు. జనసేన పార్టీ ఎంతోకాలంగా తమ మిత్రపక్ష పార్టీ అని తాతాజీ స్పష్టం చేశారు. అధికారం కోసం అనైతిక పొత్తులు పెట్టుకునే చరిత్ర తెలుగుదేశం పార్టీదే నన్నారు. టిడిపి ప్రజా కంటక పాలన వల్లే 2019 ఎన్నికల్లో 151 సీట్లు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి ఎప్పటికప్పుడు ఎండగడుతోందన్నారు. అదే కోవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బిజెపి లాంటి అవినీతి రహిత పార్టీని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ మిత్రపక్షమైన జనసేనతో కలిసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే దిశగా పనిచేస్తున్నామని తాతాజీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నమట్ల కబర్ది, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, పెనుమంట్ర మండల అధ్యక్షులు కేహెచ్ పి ప్రసాద్ రెడ్డి, ఆచంట మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగ వెంకట సుబ్బారావు, పెనుగొండ మండల ఇన్చార్జి దొడ్డిపట్ల నాగూర్, పెనుమంట్ర మండల ప్రధాన కార్యదర్శి గోపరాజు మారుతి కృష్ణ, పెనుమంట్ర మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపే సుందర రావులు సమావేశంలో పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకై మే 3న రాష్ట్ర వ్యాప్త రాస్తారోకో

## - బహిరంగ సభలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



తాడేపల్లిగూడెం : ప్రభాతవార్త : ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై వామపక్షాలతోపాటు ప్రతిపక్ష పార్టీలతో కలిసి మేనెల 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహిస్తున్నామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్.కె. గ్రౌండ్లో ప్రచార భేరి యాత్ర బహిరంగ సభ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వంత స్వలాభం కోసం ప్రవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అనేకమంది ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి పరిశ్రమను విశాఖపట్నంలో నిర్మిస్తే దానిని నేటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలోని ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు. కార్మికులు, ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా కలిసి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు రాస్తారోకో నిర్వహిస్తున్నామని దీనికి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినతరువాత దేశ పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. 9ఏళ్ళ మోడీ పరిపాలనలో కార్మిక హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే నల్లదనాన్ని తీసుకొచ్చి ప్రతీ పేదవాడిని ధనవంతులు చేస్తామని చెప్పిన మోడీ నేడు అదాని, అంబానీలకు రెడ్ కార్పేట్లు పరుస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకులు లాంటి వాటిపై అత్యధికంగా రేట్లు పెంచారన్నారు. తినే ఆహారం, ఆరోగ్యానికి ఉపయోగించి మందులపై కూడా జిఎస్టి వసూలు చేసి సామాన్యులకు ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నబిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

# ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంది

## -ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఎప్పుడూ కూడా అండగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం ముస్లిం సోదరులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ పాషా, నత్తర్ పాషా, అబ్దుల్, సుభాని, సిలార్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఘనంగా రంజాన్ వేడుక



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ముస్లీం సోదరులు శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. బయనేరు వాగు సమీపంలోని ఈద్గా వద్ద ముస్లీం గురువు హైదర్ అలీ రజ్వీ ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. బిలాల్ మసీదు కమిటి అధ్యక్షుడు షేక్ జిలానీ, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, ముస్లీం పెద్దలు షేక్ బాజీ (టిప్‌టాప్), షేక్ ముస్తఫా, షాజహాన్, మహబూబ్, అమీర్, యాకూబ్, బడా బాబు, మౌలాలీ, హమీర్, ఉమర్ ఆలీ, దాదా సాహెబ్, రబ్బాని, మదాని, మదీనా, ఖాదర్ తదితర ముస్లీం పెద్దలు పాల్గొన్నారు. గతంలో కంటే ఈ పర్యాయం అధిక సంఖ్యలో ముస్లీంలు రంజాన్ వేడుకల్లో పాల్గొనడం విశేషం. అనంతరం ఈద్గా నుంచి జంగారెడ్డిగూడెం పట్టణంలోని కబరిస్తాన్ వరకు ముస్లీంలు ప్రార్థనలు చేసుకుంటూ వచ్చి మృతి చెందిన పూర్వీకులను స్మరించుకున్నారు, కాగా, మండలంలోని తాడువాయి ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో ముస్లీం నాయకులు ఎస్ఎస్.ఆస్మాయిల్, మీరావలీ, అబ్దుల్ సలాం, బిలాల్ మసీదు నూతన కమిటి అధ్యక్షుడు ఎండి.రహమాన్, అబ్బులు పత్వె, రసూల్, జఫ్‌రుల్లా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, లక్కవరం, దేవులపల్లి గ్రామాల్లోనూ ముస్లీంలు రంజాన్ వేడుకను నిర్వహించారు.



# దాబాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీ




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని దాబా హోటల్స్‌లో శనివారం సాయంత్రం సీఐ బాలసురేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ బాలసురేష్‌బాబు మాట్లాడుతూ దాబాలకు వచ్చే వారి వివరాలను సమగ్రంగా తెలుసుకోవాలని, అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీఐ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.


# ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంది

## -ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్




భీమవరం ఏప్రిల్ 22 ప్రభతవార్త :ముస్లిం, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఎప్పుడూ కూడా అండగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం ముస్లిం సోదరులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ పాషా, నత్తర్ పాషా, అబ్దుల్, సుభాని, సిలార్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రష్యాలో తొలి సోషలిస్టు విప్లవయోధుడు లెనిన్




భీమవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రజలను పట్టి పీడిస్తున్న రష్యన్ జార్ చక్రవర్తుల దోపిడీ,నియంత పాలన అంతమొందించి రష్యాలో తొలి శ్రామిక రాజ్యం సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పిన గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో రష్యన్ సోషలిస్టు విప్లవ యోధుడు వి.ఐ.లెనిన్ 153 వ జయంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కారల్ మార్క్స్ అందించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో, మార్క్సిజం ఆధారంగా ఆకలి, దారిద్ర్యం,పేదరికం, ఆర్థిక అసమానతలు, దోపిడీ లేని సమసమాజాన్ని స్థాపించి ప్రపంచంలో ఎన్నో దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాల ఏర్పాటుకు బాటలు వేసిన గొప్ప విప్లవకారుడు లెనిన్ అన్నారు. లెనిన్ విప్లవ పోరాట స్ఫూర్తితో చైనా, వియత్నాం, క్యూబా లాంటి అనేక లాటిన్ అమెరికా దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. మనిషిని మనిషి దోచుకునే దోపిడీ వ్యవస్థ అంతానికి సమాజంలో అందరూ ఉన్నతంగా జీవించాలనే అంతర్జాతీయ మానవతా వాదం కమ్యూనిస్టు సిద్ధాంతాల వ్యాప్తికి లెనిన్ బాటలు వేశారని నివాళులర్పించారు.. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్,నాగిడి శాంతమూర్తి,కిలారి మల్లేశ్వరరావు, ఆకల రాము,పాలా త్రిమూర్తులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.